

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
శుక్రవారం 11 జులై 2025 పేజీలు 05


# భారీ వర్షాలతో
## అప్రమత్తంగా ఉండాలి
### - కలెక్టర్ కు మంత్రి జూపల్లి ఆదేశం

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
కుమ్రం భీం - ఆసిఫాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ & ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ మేరకు మంత్రి జూపల్లి.. కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో ఫోన్ లో మాట్లాడారు. జిల్లాలో వర్షాలు భారీగా కురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తుంది. కుమ్రం భీం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తేశారు



ఇదే సమయంలో వర్ష ప్రభావం వల్ల ప్రభావిత ప్రాంతాలు, ప్రత్యేకించి బెజ్జూరు, పెంచికల్ పేట్, దహేగాం మండలాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టామని కలెక్టర్ మంత్రికి వివరించారు.

### విద్యార్థులే యూనివర్సిటీకి
# బ్రాండ్ అంబాసిడర్లు
### - జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం బాసర ఆర్జీయుకేటి (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్)ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఛాంబర్లో అధికారులు, బోధన సిబ్బందితో సమావేశమై, విద్యార్థులకు అందిస్తున్న బోధన,వసతులపై సమీక్ష నిర్వహించారు. ప్రవేశాల ప్రక్రియ, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రవేశాల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బోధనేతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, బాసర ఐఐఐటి దేశానికే గర్వకారమని,విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు అని పేర్కొన్నారు. విద్యార్థులకు



ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మిగితా.. 2లో

# గురువు లేని మనిషి లేడు
### .. ఎమ్మెల్యే అనిల్ జాదవ్
### - ఖోడాద్ లో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**తలమడుగు జులై 10 సూర్య మేజర్ న్యూస్:**
ప్రతి ఒక్కరికి గురువులేని మనిషి లేడని మనం ఎక్కడున్నా ఏం చేస్తున్నా మనకు చదువు నేర్పిన జ్ఞానం నేర్పిన జీవిత పాఠాలు నేర్పుతున్న గురువులందరిని ఎప్పటికీ మనం మర్చిపోవద్దని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని ఖోడాద్ గ్రామంలోని శ్రీ బాజీరావు బాబా ఆలయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో



జరగడం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో ఉండాలని మనము చూసిన గురువులు చూడని గురువులు ఎవరైనా కానీ జ్ఞానాన్ని అందించిన ప్రతి ఒక్కరిని గురువుగా భావించి వారి అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ మరియు గ్రామస్తులు శాలువాతో సత్కరించడం జరిగింది వారిని గ్రామంలో డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ సాకె ఆనంద్ రావు, బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ కిరణ్ కుమార్, కేదారేశ్వర రెడ్డి, ప్రకాష్, అభిరాం రెడ్డి, ఆశన్న, రవికాంత్ యాదవ్, అనిల్, రాంకిషన్,నర్సింగ్, గ్రామస్తులు దేవ రెడ్డి, స్వామి, శివకుమార్, గంగన్న తదితరులున్నారు.

# జిల్లా అభివృద్ధికి అధికారులు
### సమన్వయంతో కృషి చేయాలి
### - ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గెడం నగేష్

2లో



# ప్రభుత్వ స్థలాలు,
## భూములను కాపాడాలి
### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మావల జులై 10,సూర్య మేజర్ న్యూస్**
మావల మండలం, భట్టిసావర్గం గ్రామంలో సర్వే నెంబర్ 72/8 ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం అగ్రాజా టౌన్ షిప్ రాజీవ్ స్వగృహ భూ సేకరణ కు సంబంధించిన స్థలాన్ని సందర్శించి, క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేసి అర్డీఓ వినోద్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే ఏడి రాజీవ్ గృహ జనరల్ మేనేజర్ ఇతర సిబ్బంది కి తగు సూచనలు చేశారు ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయా భూముల పై ఎలాంటి అక్రమ ఆక్రమణలూ జరుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**బెల్లంపల్లి, జూలై 10, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్య సిబ్బంది వైద్యులకు ఆదేశాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది వివరములు ,ఆసుపత్రిలో ప్రసవాలు చేయాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలోని లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ను సందర్శించి మందులు పరికరాలను తనిఖీ చేయడం జరిగింది. తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు చేయాలని అన్ని సౌకర్యాలు ఉన్నవని దానికి తగ్గ విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మందుల వివరములు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే పాము, కుక్క కాటు మొదలైన వాటి మందులు,వ్యాధులు ప్రబలినప్పుడు తీసుకోవలసిన చర్యలు వాటికి సంబంధించిన మందులు వివరములను అడిగి తెలుసుకున్నారు. వాటి యొక్క వివరాలు తెలియజేయాలని,జిల్లాలో వైద్యులు వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, రౌండ్ క్లాక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో



ఉండాలని, ఏదైనా ప్రసూతి కి సంబంధించిన గర్భవతులు గాని ఇంకా ఎమర్జెన్సీ కేసులను తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, కీటక జనత వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి అవకాశము ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాపిడ్ రెస్పాన్స్ టీం అదేవిధంగా ఉపకేంద్రంలలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ప్రతి ఆశా దగ్గర మందులను అందుబాటులో ఉంచాలని, ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షలు చేయాలని అదే విధంగా డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీ మున్సిపల్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ మండల వైద్యాధికారులు కోఆర్డినేషన్ మీటింగులు ఏర్పాటు చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభావిత గ్రామాలు దూరము ఎలాంటిది కమ్యూనికేషన్ ట్రాన్స్పోర్ట్ లేని గ్రామాలలో ఉన్న ఈడిడి దగ్గర ఉన్న గర్భవతులను తరలించడానికి ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని అదేవిధంగా 108 అంబులెన్స్ సర్వీస్లను 102 అంబులెన్స్ సర్వీస్ లను ఉపయోగించుకోవాలని, కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా రేపటినుండి జరిగే కుటుంబ సంక్షేమ కార్యక్రమాల పైన అవగాహన కలిగించాలని, తాత్కాలిక పద్ధతులు శాశ్వత పద్ధతుల గురించి దంపతులకు తెలియజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా అభివృద్ధికి అధికారులు

# సమన్వయంతో కృషి చేయాలి

### - ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గెడం నగేష్




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గెడం నగేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ, జిల్లా స్థాయి దిశ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మీ, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేసి ప్రగతి పదములు నడిపించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాల పథకాలు తీసుకురావడం జరుగుతుందని, ఆ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం జిల్లాలో శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు.

జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 973 అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయని, 137 అంగన్వాడి టీచర్ల ఖాళీలు, 357 ఆయాల ఖాళీలు ఉన్నాయని, ప్రతి అంగన్వాడి కేంద్రానికి పిల్లలు, బాలింతలు, గర్భిణులు,కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ వివరించారు. పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని సి డి పి ఓ లు, సూపర్ వైజర్లు సందర్శించాలని తెలిపారు. భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల చదువు, ఆరోగ్యంపై ప్రతి కళాశాలలో,పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి. గ్రామాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని, మిషన్ భగీరథ పథకం క్రింద ప్రతి ఆవాస గ్రామాలలో సుద్దమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు కలుషితమైన నీరు త్రాగి వ్యాధుల బారిన పడకుండా వ్యాధులను నియంత్రణపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద ప్రతి పి.వి.టి.జి గ్రామాలలో సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ లేని గృహాలను గుర్తించి విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిర్యాణి మండలం గోవేన గ్రామపంచాయతీలో విద్యుత్ సరఫరా లేని ఆవాస ప్రాంతాలకు వెంటనే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో అదనపు విద్యుత్ స్తంభాలు, తీగలను అమర్చాలని తెలిపారు. ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం క్రింద గిరిజన పోడు పట్టాదారుల భూములలో బోర్ వెల్స్, బావులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ పథకం క్రింద జిల్లాలో 19 రహదారులు, 31 వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని, పనులలో అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా రోడ్లు భవనాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జాతీయ రహదారికి ఇరువైపులా గ్రామాలలో సర్వీస్ రహదారులు, మురుగు కాలువలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి సాయిబాబా మందిరం నుండి గుండి అండర్ పాస్ వరకు పనులు చేపట్టాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి. గ్రామాలలో 12 రకాల వైద్య సేవలు అందించేందుకు 10 మొబైల్ వాహనాలు ఏర్పాటు చేసి వైద్య అధికారులు, సిబ్బంది ద్వారా ప్రతి పి.వి.టి.జి. ఆవాసానికి వెళ్లి వైద్య సేవలు అందించి అవసరమైన మందులు అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సమ్మాన్ కిసాన్ నిధులను అర్హులైన ప్రతి రైతులకు అందించాలని, జిల్లాలో యూరియా కొరతలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సకాలంలో అందించాలని, ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలలో అదనపు గదులు, మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో భారత్ సంచార్ నిగం లిమిటెడ్ టవర్ల నిర్మాణం త్వరగా పూర్తిచేసి ప్రతి మారుమూల గ్రామానికి సేవలను అందించాలని తెలిపారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం లో భాగంగా మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యాన్ని కల్పించి జిల్లా కేంద్రానికి అనుసంధానం చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి జిల్లాలో నెలకొన్న సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పర్యవేక్షించాలని, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శేషరావు,రోడ్లు భవనాల శాఖ ఈ.ఈ. సురేందర్, పంచాయితీ రాజ్ ఈ.ఈ.కృష్ణ,జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మిషన్ భగీరథ ఈ ఈ సిద్ధిఖి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు

### - జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

**మొదటి పేజీ తరువాయి...**

బోధన, భోదనేతర అంశాల్లో సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్క్‌షాపుల స్థితి, అకడమిక్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, నైపుణ్యాభివృద్ధి ప్రధానంగా ఉండేలా విద్యా బోధన సాగాలన్నారు. గేట్, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ సహాయంతో కోచింగ్ అందిస్తున్నట్టు చెప్పారు. ఆగస్టు లో భోజనశాలకు కొత్త గుత్తేదారు నియమిస్తామని, భోజనశాల విస్తరణతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, తరగతి గదులు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' పనులను పరిశీలించి, విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా మంచి తినుబండారాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపకులపతి గోవర్ధన్, ఓ ఎస్ డి మురళి దర్శన్, ఇన్‌చార్జి డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపిడిఓ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### ..జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ బాసర ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలతో కలెక్టర్‌ను సత్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని నిర్వహిస్తూ చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు శుద్ధమైన తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలన్నారు. క్యూలైన్లు, ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, రద్దీ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రత పెంచడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్య బృందాలు, ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు బస సదుపాయాలు కల్పించాలని సూచించారు. గోదావరి స్నానఘట్టాలను పరిశీలించిన కలెక్టర్,అక్కడ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్, పోలీసు అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ఎవ్వరూ వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భక్తులు బట్టలు మార్చుకునేందుకు తగిన గదులను ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాన వసతిగృహాన్ని కలెక్టర్ పరిశీలించి, మరమ్మత్తుల నిర్మాణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఇన్‌చార్జి డిఆర్‌డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీవో అశోక్, పోలీసులు,ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు ప్రవాహ ప్రాంతాలకు ప్రజలు ఎవరు వెళ్లకూడదు- ప్రాజెక్ట్ ఇంజనీర్ విఠల్ రాథోడ్

**కడెం,సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండడంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం ఉందని గురువారం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విటల్ రాథోడ్ తెలిపారు. కడెం ప్రాజెక్టు దిగువనున్న ప్రవాహ ప్రాంతాల ప్రజలు ప్రవాహ ప్రాంతాలకు వెళ్లకూడదని పశువులు, గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవాళ్ళు కడెం వాగులకు వెళ్లకూడదని ప్రాజెక్ట్ అధికారులు సూచించారు.కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 4.699 టీఎంసీలు కాగా గురువారం నీటిమట్టం 691.650 అడుగులు 2.796 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగింది. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 7533 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది అని అధికారులు తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవరు కడెం ప్రాజెక్టు దిగివ ప్రాంతాల్లో గల ప్రవాహ ప్రాంతాలకు వెళ్లకూడదని అధికారులు సూచించారు.



## ఆపరేషన్ ముస్కాన్‌లో పది రోజుల వ్యవధిలో 37 మంది బాలల సంరక్షణ

### - జిల్లా వ్యాప్తంగా 10 కేసుల నమోదు

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జూలై నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా పది రోజుల వ్యవధిలో ఆదిలాబాద్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ముఖ్యంగా హొటల్ల లో, ఇటుక బట్టీల, నిర్మాణ పనులు,వ్యాపార సముదాయాల లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి ని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 37 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు, సంరక్షణ స్థలాలకు చేర్చడం జరిగిందని. జిల్లా వ్యాప్తంగా మొత్తం 10 కేసులను నమోదు చేసినట్లు, బాల కార్మికులను పనిలో ఉంచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని




అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ముఖ్యంగా ఆదివాసి ప్రజలు పిల్లలు బాల కార్మికులుగా ఉన్నట్లయితే వారి తల్లిదండ్రులకు సరైన కౌన్సిలింగ్ అందించి బడులకు వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్లు గుణవంతురావ్, పద్మ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు రాజలింగు, వినోద్ కుమార్, డిసిపిఓ రాజేంద్రప్రసాద్, చైల్డ్ లేబర్ ఆఫీస్ అధికారులు , ష్యూర్ ఎన్జీవో సభ్యులు వినోద్ , షీ టీం సభ్యులు, ఎన్జీవో సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయితీలు తెలంగాణవి, ఉద్యోగాలు ఇతర రాష్ట్రాల వారికి ఎస్ పి ఎం జే కే మిల్లు వారి తీరు - ఓదేలు

**కాగజ్నగర్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్:** కొమరం భీమ్ ఆసిఫా బాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని ఎస్ పి ఎం. జే కే . పేపర్మిల్లు యాజమాన్యంవారు స్థానికులకు ఎస్పీఎంలో ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి పత్రం ఇవ్వటానికి పోయిన చదువుకున్న నిరుద్యోగ, కార్మికుల పిల్లలను అవమానపరిచే విధంగా మాట్లాడిన ఎస్ పి ఎం, హెచ్ ఆర్, ఎం మనోహర్ వెంటనే క్షమాపణ చెప్పి తన మాటలు వెనక్కి తీసు కోవాలని బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షులు అంబాల ఓదెలు డిమాండ్ చేశారు. సిర్పూర్ పేపర్ మిల్లును కారు చౌకగా దక్కించుకున్న జే కే యజమాన్యం ఇక్కడి మన నిధులు, నీళ్లు వనరులను, తెలంగాణ ప్రభుత్వం కల్పించే 1000కోట్ల రాయితీలను యదేచ్ఛగా అనుభవిస్తూ, ఉద్యోగాలు మాత్రం బయటి రాష్ట్రాల వారికి కల్పిస్తుంది. ఇక్కడి చదువుకున్న నిరుద్యోగ యువకులు మాత్రం జీవనోపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. మిల్లు తెరుచుకుంటే మాకు, మా పిల్లలకు ఉపాధి లభిస్తుందని ఎన్నో పోరాటాలు చేసి మిల్లును తెరిపించుకున్న కార్మికులకు నిరాశే మిగిలింది. చివరికి ఫ్యాక్టరీ విడుదల చేస్తున్న విషవాయువులు మాత్రం స్థానికుల ఆరోగ్యాలు పాడుచేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు, ఉద్యోగాలు మాత్రం బయటి రాష్ట్రాల వారికి అనేవిధంగా స్థానికులకు తీరని అన్యాయం చేస్తున్న ఎస్పిఎం జేకే యాజమాన్యం అహంకార పూరితంగా ఇక్కడివారికి టాలెంట్ లేదని అవమాన పరచటం సహించరాని విషయం. వెంటనే యువకులకు క్షమాపణ చెప్పి, తన మాటలను వెనక్కి తీసుకోవాలని, లేనియెడల మిల్లు గేటు ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని ఓదెలు హెచ్చరించారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడి మా మంచితనానికి పరీక్ష పెట్టవద్దని హితవు పలికారు. మిల్లు పునః ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి 190 మంది పర్మినెంట్ కార్మికులను, వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా, వారికి గ్రాట్యూటీ కూడా చెల్లించకుండా, గతంలో కార్మికులు అనుభవించిన హక్కులు సౌకర్యాలను రద్దుచేసి,



కనీసం క్యాంటీన్ సౌకర్యం కూడా కల్పించకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న జే కే పేపర్మిల్లు యాజమాన్యాన్ని ఖబర్దార్ అని హెచ్చరించిన ఓదెలు. 7వ తేది సోమవారం రోజున మెమోరాండం ఇచ్చిన యువకులకువెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మిల్లు నిర్మాణంలో వారి తాతలు ,తండ్రుల చెమట చుక్కలు ఉన్నాయనే విషయము జే కే యాజమాన్యం తెలుసుకుంటే మంచిదని ఓదెలు గుర్తు చేశారు. అలాగే స్థానిక రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు , మానవతా దృక్పథంతో స్పందించి స్థానికులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## ఆవుకు అంత్యక్రియలు చేసిన భక్తులు

**నేరడిగొండ జూలై 10 సూర్య మేజర్ న్యూస్**

బజార్ హ త్నూర్ మండల కేంద్రంలో చనిపోయిన భక్తులు డప్పు వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు చేసి అంత్యక్రియలు నిర్వహించారు.



బజార్హత్నూర్ మండలానికి చెందిన పుష్పలత నందు అనే గ్రామస్తులు గత 20 సంవత్సరాల క్రితం శివాలయానికి ఆవులు విరాళంగా అందజేశారు. ఈ యొక్క ఆవు గత 20 సంవత్సరాల నుండి 16 దూడలకు జన్మనిచ్చి ఆలయంలో ధూప దీప నైవేద్యాలయం ఆదాయాన్ని సమకూర్చుందని భక్తులు తెలియజేశారు. ఈ యొక్క ఆవు మరణించడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామస్తులంతా కలిసి డప్పు వాయిద్యాలతో ఆవును ఆలయ ప్రాంగణంలో అంతక్రియలు నిర్వహించారు.

## బిజేపి ఆధ్వర్యం గురువులకు సన్మానం

**మంచిర్యాల టౌన్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

గురు పూర్ణిమ సందర్భంగా గురువారం బిజేపి మంచిర్యాల ఆధ్వర్యం గురువులకు సన్మాన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గురువు లేని జ్ఞానం లేదు,జ్ఞానం లేని ఆత్మ లేదు,ధ్యానం,జ్ఞానం,సహనం,కర్మ అన్నీ గురువే ప్రసాదించినవి అన్నారు.గురువు లేనిది ఎలాంటి విద్య సంక్రమించధు గురువు ఏ



రంగంలో ఉన్నా గురువే కాబట్టి వీరికి చేసే సన్మానాన్ని అదృష్టం గా బావించి వివిధ రంగాలకు చెందిన గురువులకు సన్మాన చేశారు.ఈ కార్యక్రమంలో గర్మిల్ల జోన్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజు,ప్రధాన కార్యదర్శి మేరెడికొండ శ్రీనివాస్,ఎనగందుల కృష్ణ మూర్తి,పెద్దపల్లి పురుషోత్తమ్,సతీష్ రావు,వెంగపల్లి వెంకటేశ్వర్ రావు,కర్రె లచ్చన్న,రెడ్డిమల్ల అశోక్,రాకేశ్ రెణ్ణ రెడ్డిమల్ల అశోక్,తోట మల్లికార్జున్, బెల్లం కొండ మురళి,కేసెట్టి నాగేశ్వర రావు,రాజమౌళి , తరుణ్ సింగ్ ,శ్రీనివాస్,పచ్చ వెంకటేశ్వర్లు,ర్నాకొండశ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్, ఆర్కే 8 డిస్పెన్సరీలను సందర్శించిన
## జనరల్ మేనేజర్ శ్రీనివాస్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్

**శ్రీరాంపూర్ జూలై 1 0 సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ గురువారం నస్పూర్, ఆర్కే 8 డిస్పెన్సరీ లను సందర్శించడం జరిగింది. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు శ్రీరాంపూర్ ఏరియా వైద్య సిబ్బంది వైద్యులు చేస్తున్న కృషిని అభినందించడం జరిగింది. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు కావలసిన అన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, రిటైర్డ్ ఉద్యోగులకు కావలసిన మందులు ఎల్లవేళలా ఉంచుకోవాలని, అలాగే శ్రీరాంపూర్



ఏరియాలో ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ యూనిట్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పిఎంఈ రికార్డులను ఎల్లవేళలా భద్రపరుస్తూ ఉద్యోగుల ఆరోగ్యపరిరక్షణకు కృషి చేస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభించిన ఆడియో మెట్రీ పనితీరును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపుసంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డివై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, ఏఐటీయూసీ నాయకులు వీరభద్రయ్య, ఆర్కె 8 డిస్పెన్సరీ పిట్ కార్యదర్శి విజయలక్ష్మి వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆషాడ మాస గోరింట ఆకు సంబరాలు

**భైంసారూరల్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో ఆషాడ



మాస గోరింట సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. గోరింటాకు ఆకుల్లో యాంటీసెప్టిక్ గుణాలు ఉండటంతో చర్మవ్యాధులకు, గాయాలకు ఇది సహజ చికిత్సగా పనిచేస్తుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని,ప్రతి ఆచారం వెనుక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ అన్నారు. అనంతరం తయారుచేసిన గోరింటాకు ను విద్యార్థులకు పెట్టారు. ఇందులో ఉపాధ్యాయులు గణపతి, పండరి, రాజేశ్వర్, పద్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పైకీ పశువులు రాకుండా, చూడవలసింది వాటి యజమానులే - ఎస్సై ఉపేందర్ రావు

**నస్పూర్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలోని జాతీయ రహదారి పై పశువులు ( గేదలు ఆవులు) రాకుండా, పశువుల యజమానులే చూడాలని,




బుధవారం ఎస్సై ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ రహదారిపై పశువులు సేద తీరుతుండడం, హఠాత్తుగా వాహనదారుల పైకి రావడం వలన, ప్రమాదాలు జరుగుతున్నాయని, అన్నారు. వీటివలన మనుషులతో పాటు, ఒక్కొక్కసారి పశువులు కూడా, ప్రమాదాల బారిన పడుతున్నాయని, అన్నారు. నస్పూర్ పట్టణంలో గల పశువుల యజమానులు తప్పనిసరిగా, వాటిని పశువుల కొట్టంలో లేదా, ఇండ్లలో వాటికోసం ఏర్పాటుచేసిన ప్రదేశాలలో, జాగ్రత్తగా ఉంచుతూ వాటిని గమనిస్తూ ఉండాలని అన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**లక్షెట్టిపేట, జూలై 10, సూర్య మేజర్ న్యూస్:**

మండలం లోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఆసం సుదర్శన్ అనే 34సంవత్సరాల వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. మృతుడు ఏప్రిల్ 16న తన ఎలక్ట్రిక్ బైక్ పై లక్షెట్టిపేట వస్తుండగా అక్షర ఆసుపత్రి సమీపంలో ఉత్నూర్ చౌరస్తా నుండి గంపలపెల్లి వైపు వెళ్తున్న బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా అక్కడ ఆసుపత్రిలో చికిత్స



పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య మౌనిక పిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన బైక్ నడిపిన అద్దూరి బాపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

## రైలు ప్రమాదంలో మహిళ మృతి

**రామకృష్ణాపూర్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ చెందిన మొహమ్మద్ మెహార్ నిషా బేగం (48) బుధవారం భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ లో తన బంధువులతో కలిసి కాజీపేట నుండి రవీంద్రఖని రైల్వే స్టేషన వచ్చి ట్రైన్ దిగిన తర్వాత ఏదో గుర్తు తెలియని డౌన్ రైలు బండి ఢీకొని తీవ్ర గాయాలు ప్రమాదవశాత్తు మరణించి ఉండవచ్చు పోస్ట్మార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వాసుపత్రి మంచిర్యాల మార్చురీలో భద్రపరచడం



జరిగినది జి ఆర్ పి ఎస్ఐ మహేందర్, సారం సంపత్ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు, మృతురాలి భర్త జలీల్, ఇద్దరు కుమారులు ఉన్నారని, మృతురాలి భర్త గోదావరిఖనిలోని ఓసి లో కాంట్రాక్ట్ లేబర్ గా బ్లాస్టింగ్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తాదు అని తెలిపారు.

### నిర్మల్ జిల్లా పెంబిలో

# గాంజా గస్తీ

### -పులకరించిన ఆదివాసీల హృదయం... అడుగడుగున జన నీరాజనం..-జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్‌కు గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ ఆదివాసుల ఘన స్వాగతం -గాంజా గస్తీ నిర్మూలన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల

**పెంబి, జులై 10,సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, నేడు నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెంబి మండలం గుమ్మెనా యంగ్లాపూర్ కోలం గూడ గ్రామంలో నిర్మల్ పోలీసులు గాంజా గస్తీ నిర్వహించారు.ఆ గ్రామానికి సాధారణ కాలంలోనే ఎండ్ల బండ్ల పై రాకపోకలు కొనసాగుతాయి.అటువంటిది వర్షాకాలం వస్తే వాగు పొంగి రాకపోకలు పూర్తిగా నిలిచి పోయి ఊరికి, బయట ప్రపంచానికి సంబంధాలు తెగిపోతాయి. అట్లాంటి గ్రామానికి ఈరోజు జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపిఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్ తో కలిసి దట్టమైన అడవిలో వాగు దాటి గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గ్రామం చేరుకున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా,జి. జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా ఎస్పీకి గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ ఆదివాసులు అత్యంత హర్షాతిరేకాలతో ఘన స్వాగతం పలికారు.ఎడ్లబండ్ల నడుమ డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో గుస్సాడి నృత్యాల నడుమ ఎస్పీ జానకి షర్మిలను ఆహ్వానించారు.గుమ్మెనా యంగ్లాపూర్,కోలం గూడ గ్రామంలో ఆదివాసీల నుంచి ఘన స్వాగతం అందుకున్న అనంతరం జిల్లా ఎస్పీ



డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్ తో కలిసి గ్రామస్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సంభాషణ నిర్వహించారు.గ్రామ ప్రజల జీవన పరిస్థితులపై ఆరా తీశారు.దగ్గరుండి వారి సమస్యలను అడిగి ఎంతో ఓర్పుగా తెలుసుకున్నారు.అనంతరం, గ్రామంలో గంజాయి సాగుపై ప్రత్యేక దృష్టి సారించి స్థానికులతో చర్చించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, “గంజాయి సాగు చట్టరీత్యా నేరం. ఇది చేయడం వల్ల తీవ్ర శిక్షలు పడతాయి. ఎవ్వరూ గంజాయిని సాగు చేయకూడదు అని హెచ్చరించారు.ముఖ్యంగా”యువత గంజాయి బారిన పడకుండా ఉండాలి. కల్తీ కళ్ళు సేవించకూడదు.వీటి వల్ల జీవితాలను నాశనం చేసుకోకండి”అని హితవు పలికారు.గ్రామస్తులు గుల్ఫారం కల్లు, తెల్ల కల్లు గురించి ఫిర్యాదు చేశారు.దీంతో గ్రామస్తులందరితో గంజాయి సాగు చెయ్యం, కల్తీ కల్లు సేవించము అని ప్రమాణం చేయించారు.దాదాపు 200 మంది గ్రామస్థులు, ముఖ్యంగా యువత ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాలను సందర్శించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు, పిల్లలకు బిస్కెట్లు మరియు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.మీ పరిసర ప్రాంతాల్లో గాంజా లేదా ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయం జరుగుతున్న సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్ కు కాల్ చేయండి. మీ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.భారీ వర్షంలో ఇంత పెద్ద ఆఫీసర్లు రోడ్డు సౌకర్యం లేని గ్రామాలను సందర్శించడానికి ఇంతవరకు ఎవరు రాని ప్రదేశాలకు గౌరవనీయులు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల రావడం తమ ఒళ్ళో వృద్ధులను కూర్చుండబెట్టుకొని చక్కటి మాటలు చెప్పి మీకు నేను ఉన్నాను అని ధైర్యం చెప్పిన ఎస్పీ కి వందనాలు అని గ్రామస్తులు, యువకులు తెలిపారు.

### విలేజ్ పోలీసింగ్ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ -వాలిబాల్ నెట ల పంపిణీ

యువత గంజా వైపు ఆకర్షితమవకుండా క్రీడలవైపు మళ్లించేందుకు, వాలీబాల్ లను మరియు వాలీబాల్ నెట్ లను ఎస్పీ గారు పంపిణీ చేశారు.

### 100 మంది పైగా పేద ప్రజలకు రేషన్ సరఫరా.



అవసరమైన కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా 100 మందికి పైగా నిరుపేద ఆదివాసులకు జిల్లా ఎస్పీ రేషన్ సరఫరా చేశారు.వర్షాకాలం నేపథ్యంలో పొలాల్లో కష్టపడే రైతులు తడవకుండా ఉండేందుకు వారి రక్షణ కొరకు ప్లాస్టిక్ కవర్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్, ఎసిబి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఆర్ఐ రమేష్, పెంబి ఎస్ఐ హనుమండ్లు, ఆర్.ఎస్.ఐలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### బుద్ధునితో నా ప్రయాణం” నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జులై10,సూర్య మేజర్ న్యూస్ :**

అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించనున్న “బుద్ధునితో నా ప్రయాణం” నాటకాన్ని విజయవంతం చేయాలని జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో నాటకం నిర్వాహకులు కూన రవి, దాసరి వెంకటరమణ లతో కలిసి నాటకం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన సాయంత్రం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని మ్యాక్స్ భవనం పైన గల శుభం కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించనున్న బుద్ధునితో నా ప్రయాణం నాటక ప్రదర్శనను ప్రజలు, మేధావులు, బౌద్ధ వాదులు అందరూ తిలకించి విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాటకం నిర్వాహకులు సంకె శ్రీనివాస్, గొట్టే కుమార్, గొర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆత్రం సుగుణక్కను సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల జులై 10,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా నియమితులై తొలిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆత్రం సుగుణక్క గారిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నేడు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన సుగుణక్కను మావల బైపాస్ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం తెలియజేసారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి నివాసంలో జిల్లాలో రాజకీయాలు,సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అధిష్టానం పెద్దలు టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి బాధ్యతలను అప్పగించిందని ఈ పదవులను బాధ్యతతో నిర్వర్తిస్తానని తెలిపారు.ఈనెల 11న రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనిల్ కుమార్ యాదవ్,నల్గొండ పార్లమెంట్ సభ్యులు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కుందూరు రఘువీర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్నారని,వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు రత్న గార్డెన్‌లో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.కార్యకర్తలు,నాయకుల సమన్వయానికి,పార్టీ బలోపేతానికి ఇది ఓ కీలక సందర్భం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లానుండి ఇక్కడి సమస్యలు తెలిసిన నాయకురాలిగా ఉన్న సుగుణక్కకు పార్టీ కీలక బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సామ రూపేష్ రెడ్డి,సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్, రేండ్ల రాజన్న, అంబడి అక్షయ్, సునీల్ జాదవ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ న్యాయవాదులను సత్కరించిన న్యాయవాది నల్లుల సంగీత

**బెల్లంపల్లి, జూలై 10, సూర్య మేజర్ న్యూస్:**

గురు పూర్ణిమ సందర్భంగా బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జూనియర్ న్యాయవాదులు నల్లుల సంగీత ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులకు సత్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జి ఏపీపిఓ హాజరయ్యారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఏపీపిఓ లను శాలువాతో సత్కరించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు ఎల్ రాము, ఎం శ్రీనివాస్, కే బాలు, అంకెం శివ కుమార్, చిప్ప మనోహర్, చేను రవికుమార్‌లను జూనియర్ న్యాయవాదులు శాలువాలతో సత్కరించారు.

### ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల సాధన - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**అసిఫాబాద్ ప్రతినిధి,జులై 10, సూర్య మేజర్ న్యూస్ :**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ద్వారా విద్యా బోధన చేసి వెనుకబడిన విద్యార్థులలో కనీస అభ్యాసన సామర్థ్యాలను సాధించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండలం బెండర గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలను చేపడుతుందని, ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వెనుకబడిన విద్యార్థులలో అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. ప్రత్యక్షంగా కంప్యూటర్ సహాయంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ బోధన పద్ధతిపై ప్రదర్శన ద్వారా వివరించారు. విద్యా బోధన విధానం, గణితం సాధన, భాషను తెలుసుకోవడం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తరగతి నిర్వహణపై వివరించారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యత గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, మండల విద్యాధికారి శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



### బెల్లంపల్లి 34 వార్డులలో మున్సిపల్ అధికారులు బ్లీచింగ్, క్లోరినేషన్ చేయించాలి - ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పశులేటి వెంకటేష్ డిమాండ్.

**బెల్లంపల్లి, జూలై 10, సూర్య మేజర్ న్యూస్:**బెల్లంపల్లి ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్న క్రమంలో బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న 34 వార్డులలో బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్, దోమలు రాకుండా 34 వార్డులలో దోమల ఫాగింగ్ చేపించాలని, అదేవిధంగా మోరీలు తీపించాలని, బెల్లంపల్లి పట్టణంలో తినుబండారాల బండ్లు ఎక్కడపడితే అక్కడ వెలిశాయని తినుబండారాల బండ్ల మీద ఎలాంటి దోమతెరలులేకుండాఇష్టంవచ్చినట్లు అమ్ముతున్నారని, తినుబండారాలను అమ్మే బండ్లను పరిశీలించి తినుబండారాలను అమ్మే వారిపై చర్య తీసుకోవాలని బెల్లంపల్లి పట్టణంలోనీ మున్సిపాలిటీలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లేకపోవడం అనేది చాలా వింతగా ఉందని, ఫుడ్ ఇన్స్పెక్టర్ లేక ఇష్టానుసారంగా కల్తీనూనెలతో తినుబండారాలను తయారు చేస్తున్నారని దానివలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, బెల్లంపల్లి ప్రజలను దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లిలోని 34 వార్డులలో బ్లీచింగ్ క్లోరినేషన్, దోమల ఫాగింగ్ చేపిస్తూ, అదేవిధంగా,బండ్ల పై కల్తీ పదార్థాలతో తినుబండారాలు తయారు చేస్తున్న వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డీడబ్ల్యూ జిల్లా మహిళా కార్యదర్శి దుర్గం లక్ష్మీ పాల్గొన్నారు.



## విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి
## -తెలంగాణ విద్యార్థి సమాఖ్య

**మంచిర్యాల టౌన్, జూలై 10,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల లో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి



గురువారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు రేగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్స్ 8000 కోట్లు గత మూడు సంవత్సరాలుగా విడుదల చేయలేదనిఅన్నారు. దీంతో వివిధ రకాలైన కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ కోసం వెళితే పలు ప్రైవేటు యాజమాన్యాలు ఫీజు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వబోమని చెప్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పడుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తెలంగాణవిద్యార్థి సమైక్యగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణవిద్యార్థి సమైక్య నాయకులు కార్తీక్,సాయికుమార్,మధుకర్, ప్రభాకర్ కిరణ్,మధు,అరుణ్,రఘు,పవన్,కుమార్ లు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి

**జైపూర్ జూలై 10 సూర్య మేజర్ న్యూస్**


జైపూర్ మండల కేంద్రంలోని రామారావుపేట దుబ్బపల్లి గ్రామ శివారులో కోడిపందాల స్థావరాలపై బుధవారం పోలీసులు దాడి చేశారు. మంచిర్యాల-పెద్దపెల్లి జిల్లాల గల ఆయా ప్రాంతాలకు చెందిన వారు కోడిపందాలు ఆడుతున్నారని సమాచారంతో జైపూర్ ఎస్సై శ్రీధర్ పోలీసు సిబ్బందితో దాడి చేశారు. గడ్డం సతీష్ ,లగిశెట్టి సురేష్,



చిట్యూరి రాజేష్, పట్టుకోగా. కూరగాయల శ్రీకాంత్ ఎత్తి రాజు వంశీ మహేష్ వైద్య గణేష్ గోని శరత్ పాకీ సందీప్ రంగు సాయి ఉదయ్ అనువారు పోలీసులను చూసి భయపడి పారిపోయారు. నేరస్తుల దగ్గర నుంచి ఒక కోడి ,31 కోడి కత్తులు ,3840 రూపాయలు, మూడు సెల్ ఫోన్లు, ఏడు వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## పోలీసులమ్మంటు బెదిరించి డబ్బులు వసూలు చేసిన
## నకిలీ పోలీసు ముఠా అరెస్ట్ రిమాండ్

**నేరగొండ జూలై 10 సూర్య మేజర్ న్యూస్:** పోలీసుల మని పలు రాష్ట్రాలలో బెదిరింపుల పేరుతో వసూళ్లకు పాల్పడిన నకిలీ పోలీసు ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఎక్కడ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడిన వారి వివరాలు తెలియజేశారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ బెంగళూరు చెన్నైలో పోలీసుల మని పలు బంగారు షాపులలో బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వారు మోసగించిన డబ్బులతో మేకల వ్యాపారం నష్టాలు వస్తే మళ్లీ మోసం చేయడం ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ జల్సాలకు పాల్పడి డబ్బులు వసూలు చేసే వారిని తెలిపారు. అలాగే ఇచ్చొడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని నకిలీ





పోలీసు వివరాలు. షేక్ ఇర్ఫాన్ గ్రామం నిడమనూరు, చింతలచెరువు ప్రశాంత్ గ్రామం నిడమనూరు, బధనపూరి అజయ్ గ్రామం నిడమనూరు, బొప్పం సుధాకర్ నివాసం నిడమనూరు, వీరందరూ నల్గొండ జిల్లాకు చెందినవారు. వట్కూరి నరేష్ వృత్తిరీత్యా పెట్రోల్ బంక్ ఉద్యోగి ఇతను పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి బంగారం, డబ్బు కారు, బుల్లెట్ వాహనం స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఉట్నూర్ ఎస్పీ కాజల్ సింగ్, సీఐ బండారి రాజు, ఎస్ఐ వి.పురుషోత్తం పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## యువతజనం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బడి పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

క్యాతన్పల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో యువతజనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారం తో 56మంది విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు తవక్కల్ విద్యా సంస్థల అధినేత సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ ,గాండ్ల సమ్మన్న మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి ల చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుపౌర్ణమి సందర్భంగా యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ మంచి కార్యక్రమాన్ని చేయడం హర్షణీయమైన గత



8సంవత్సరాల నుంచి రామకృష్ణాపూర్ పట్టణంలో యువత జనం సభ్యులు సేవలు చేస్తున్నారనీ భవిష్యత్ లో కూడా ఇంకా ఎక్కువ మంది సేవలు చేయాలని సంస్థ సభ్యులనీ అభినందించారు ... యువత అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ.. యువత స్వచ్ఛంద సేవా సంస్థ కు సహాయం చేస్తున్న దాతలందరికీ ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు చెప్పారు.. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు రమాదేవి శోభ నాయకులు గూడ సత్తన్న, కోకుల సతీష్ సంగ రవి యాదవ్ భాస్కర్ యువత ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి , కార్యదర్శి కరుణాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు చిత్తవుతే భవిష్యత్తు అంధకారం

**- గంజాయి, ఇతర మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం**

**- బెల్లంపల్లి ఏసిపి ఎన్ రవికుమార్**



**మందమర్రి, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని, యువత భవిష్యత్తును నాశనం చేస్తూ అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులపై నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదంతో అణచివేస్తామని, మత్తుకు చిత్తవుతే భవిష్యత్తు అంధకారం అవుతుందని యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని విద్యానగర్, చెంచు కాలనీలలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్లు, రౌడీషీటర్లు, సంఘ విద్రోహక శక్తుల ఇళ్లపై ఆకస్మిక దాడులు చేపట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ సి పి రవికుమార్ మాట్లాడుతూ గతంలో నేరాలు చేసి, పదే పదే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, నిరంతరం పోలీసుల నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. యువతను తప్పుదోవ పట్టించే గంజాయి అమ్మకం, రవాణా, వినియోగం వంటి చట్టవ్యతిరేక



కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించడమే పోలీసుల లక్ష్యం అని అన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కాలనీలో పర్యటించి ప్రతి షీటర్ ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి వారి జీవన శైలిని, ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గతాన్ని వదిలిపెట్టి, మంచిగా బతికి సమాజంలో గౌరవ ప్రదమైన జీవితం గడపాలని కోరారు. పోలీసుల హెచ్చరికలను పెడచెవిన పెట్టి, నేర ప్రవృత్తిని పునరావృతం చేస్తే, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పాత బస్టాండ్ జయ శంకర్ చౌరస్తాలో పట్టణ సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో 'నాకాబందీ' నిర్వహించారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. కార్లకు పరిమితికి మించి అమర్చిన బ్లాక్ ఫిల్మ్లను తొలగించి, యజమానులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్సై ప్రవీణ్, దేవపూర్ ఎస్సై ఆంజనేయులు, అదనపు ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో ఆధారాలు లేని మాటలను నమ్మవద్దు

**-పట్టణ ఎస్సై జి రాజశేఖర్**

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

గత కొన్నిరోజుల క్రితం రామకృష్ణాపూర్ పట్టణంలోని కాకతీయ కాలానికి చెందిన సింగరేణి సివిల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికునిగా పనిచేస్తున్న గొల్లపల్లి శ్రీనాథ్ (25) అనే యువకుడు మృతి చెందిన విషయం పై మృతుడి తండ్రి రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారనే విషయం పట్టణంలోనీ ప్రజలందరికి తెలిసినదే అని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పత్రికా ప్రకటన ద్వారా ఈ విధంగా పేర్కొన్నారు. గత





కొన్ని రోజుల నుండి కొంతమంది ఇట్టి విషయాన్ని పక్కదారి పట్టించి, బాధితులకు పట్టణంలోని ప్రజలకు అవాస్తవాలను, లేనిపోని అపోహలను సృష్టించి అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలలో అభద్రతభావాన్ని కల్పిస్తున్నారు, ఈ విధమైన చర్యల వలన ప్రజలకు చట్టం మీద న్యాయం మీద నమ్మకం పోయేలా కొందరు వ్యక్తులు ప్రవర్తిస్తున్నారు. మంచిర్యాలలోని ప్రభుత్వ హాస్పిటల్ లో శ్రీనాథ్ మృతదేహంకు శవపరీక్ష చేపించడం జరిగిందనీ, మృతుడి మరణానికి గల కారణాలు తెలవగానే తదుపరి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగాఉన్నామని తెలిపారు, ఇట్టి కేసు విషయంలో దయచేసి బాధితులు పట్టణ ప్రజలు ఎవరు కూడ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసారు. అలాగే ఎవరైనా వ్యక్తులు ఈ కేసు విషయంలో అవాస్తవాలను, అపోహలను తప్పుగా ప్రచారం చేస్తే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపారు.

## మాటేగాం గ్రామంలో
## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం

**భైంసా రూరల్,జూలై 10,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామ సమైక్య సంఘాలలో ఉంటూ రుణాలు తీసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించిన మహిళలను,పూర్వ గ్రామ సమాఖ్య సంఘ అధ్యక్షులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ వివోఏ మరకంటి హన్మండ్లు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తితోనే మహిళాలకు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ జరివాడ లక్ష్మణ్,గ్రామపంచాయతీ కార్యదర్శి కమల, ఫీల్డ్ అసిస్టెంట్ విఠల్,గ్రామ సమైక్య సంఘం సభ్యులు, తదితరులు ఉన్నారు.